This Question Paper contains 4 Printed Pages.

# 1009

# 01T (A)

## SUMMATIVE ASSESSMENT-I (2018-19)

## TELUGU, Paper-I

*(First Language)*

**Parts A and B**

Time : 2.45 Hours] [Maximum Marks : 40

సూచనలు :

1. ఈ ప్రశ్నపత్రంలో **Part-A, Part-B** విభాగాలుంటాయి.
2. **Part-A** రెండు సెక్షన్‌లుగా ఉంటుంది. **Part-A** కు సమాధాన పత్రంలో, **Part-B** కు ప్రశ్నపత్రంలోనే సమాధానాలు రాయాలి.
3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే అంతర్గత ఎంపిక (internal choice) ఉంటుంది.
4. మొదటి 15 ని॥ ప్రశ్నపత్రం చదవడానికి, మిగిలిన 2-30 ని॥లు సమాధానాలు రాయడానికి కేటాయించాలి.

---

**PART – A**

Time : **2** Hours Maximum : **30** Marks

I. అవగాహన – ప్రతిస్పందన. (**12** మార్కులు)

(1) (అ) క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి.

"ఆ–యేమీ ? యొక రాణివాసమును బుణ్యావాసమున్ దెచ్చినా
వా ? యే హైందవుఁడైన నీ గతి నమర్యాదన్ బ్రవర్తించునే ?
మా యాజ్ఞన్ గమనింపవో ? జయమదోన్మాదంబునన్ రేఁగి, నీ
యాయుస్సూత్రము లీవత్రుంచుకొనెదో ? యౌద్ధత్య మోర్వన్ జుమీ"

లేదా

(ఆ) పట్టుగ నీశ్వరుండు తన పాలిట నుండి పుడిచ్చినంతలోఁ
దిట్టక దీనదేహులను దేటగ లాలనఁజేసి, యన్నమున్
బెట్టు వివేకి మానసముఁ బెంపొనరించుచు నూరకుండినన్
గుట్టుగ లక్ష్మిఁ బొందుఁ; దరిగొండ నృసింహ ! దయాపయోనిధీ !

(2) (అ) క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించి, భావాన్ని రాయండి. 1 × 4 = 4

దెసలను కొమ్మలొయ్య - - - - - - - - - - - - - - - - - - - - - - - - -
- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -
- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -
- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - సముత్సుకాక్షతిన్.

లేదా

తన చూ పంబుధిమీఁద - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -
- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -
- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -
- - - - - - - - - - - - - - - - - - - - - - - - - గుప్పించి లంఘించుచోన్.

(ఆ) క్రింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానములు రాయండి. 1 × 4 = 4

అమరావతి పేరులోనే చిరాయువును నింపుకున్న ప్రాంతం. అందుకేనేమో చరిత్ర పుటల్లో సుస్థిరస్థానం సంపాదించుకుంది. బౌద్ధ చైత్యాలతో నిండిన ప్రాచీన ఆంధ్రుల రాజధాని ఇప్పుడు నవ్యాంధ్రకు సచేతన రాజధానిగా రూపుదిద్దుకుంటోంది. భవిష్యత్తులోనూ చరిత్ర సృష్టించేందుకు ప్రపంచశ్రేణి నగరంగా నిలిచేందుకు సమాయత్తమౌతోంది శాతవాహనుల కాలంలో వ్యవసాయ, వాణిజ్య, సాంస్కృతిక, ఆధ్యాత్మిక నగరంగా విలసిల్లిన అమరావతి మళ్ళీ అజరామర ఖ్యాతి నార్జించేందుకు పునాదులు వేసుకుంటోంది. ఆంధ్రుల ఆత్మవిశ్వాసాన్ని శిఖరాయమానం చేస్తూ ప్రజా పట్టాభిషేకమే పరమావధిగా నవ్యాంధ్ర కేంద్ర బిందువు 21వ శతాబ్ది మేరు నగరంగా చరిత్ర పుటలకు ఎక్కబోతోంది. రాజధాని నిర్మించబోయే ప్రాంతాన్నంతా దేశంలోని పవిత్ర క్షేత్రాల నుండి సేకరించిన మట్టి, నీటితో సంప్రోక్షణ చేశారు. రాజధాని శంకుస్థాపనకు దేశవిదేశాల ప్రతినిధులు హాజరయ్యారు.

ప్రశ్నలు :

(3) రాజధాని నిర్మాణానికి పవిత్రక్షేత్రాల నుండి ఏమి సేకరించారు ?

(4) ప్రాచీన ఆంధ్రుల రాజధాని వేటితో నిండి ఉన్నది ?

(5) శరవేగంగా నిర్మాణ మవుతున్న నవ్యాంధ్ర ఎటువంటి నగరంగా చరిత్రపుటలకెక్కనున్నది ?

(6) పై పేరాకు తగిన ఒక ప్రశ్న తయారు చేయండి.

**II.** స్వీయరచన : (**18 మార్కులు**)

(అ) ఈ క్రింది ప్రశ్నలకు **నాలుగైదు** వాక్యాల్లో సమాధానాలు రాయండి. **4 × 2 = 8**

(7) 'సుభాషిత రత్నావళి' ని రచించిన ఏనుగు లక్ష్మణ కవిని గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.

(8) 'మహిళావరణం' అనే పుస్తకానికి రచయిత్రులు రాసిన 'పీఠిక' ప్రక్రియ వివరించండి.

(9) కాలిన ఇనుము పై నీళ్ళు పడితే ఆవిరిగా మారుతాయని తెలుసుకదా ! అలాగే, మనుషులు ఎవరిని ఆశ్రయిస్తే ఏయే గతులు పొందుతారో సోదాహరణంగా రాయండి.

(10) సంసార విషవృక్షమునకు అమృతతుల్యమైనవి ఏమిటో వివరించండి.

(ఆ) ఈ క్రింది ప్రశ్నలకు **పది లేక పన్నెండు** వాక్యాల్లో సమాధానాలు రాయండి. **2 × 5 = 10**

(11) "స్త్రీలు పూజింపదగినవారు వారికి ఏ అవమానం చేయకూడదు" అని చాటి చెప్పిన శివాజీ వ్యక్తిత్వాన్ని "మాతృభావన" పాఠం ద్వారా విశ్లేషించండి.

**లేదా**

శ్రీరామ కార్యం పూర్తి చేయాలనే సంకల్పంతో హనుమంతుడు సముద్రాన్ని లంఘించిన విధానాన్ని వివరించండి.

(12) చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రధానంగా ఉన్నారనే భావన సంపాదకులకు కలగడానికి గల కారణాలను "మా ప్రయత్నం" పాఠం ఆధారంగా వివరించండి.

లేదా

"పల్లెటూళ్ళలో ప్రజలు పడే కష్టాలు తొలగిపోతే మానవ సంఘానికి పల్లెటూళ్ళు ఆనందాన్ని ఇవ్వగలవు". దీనిని సమర్థిస్తూ వివరించండి.

This Question Paper contains 4 Printed Pages.

**1010** **01T (B)**

## SUMMATIVE ASSESSMENT-I (2018-19)

## TELUGU, Paper-I

*(First Language)*

Parts A and B

Time : 2.45 Hours] [Maximum Marks : 40

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. Part-B కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్న పత్రంలోనే రాసి, Part-A సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.

| విద్యా ప్రమాణాలు | అవగాహన ప్రతి స్పందన | వ్యక్తీకరణ సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1-6 | 7-12 | 13-32 | | |
| కేటాయించిన మార్కులు | 12 | 18 | 10 | 40 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : ________________ క్రమ సంఖ్య : ____________

**PART – B**

Time : 30 minutes Marks : 10

III. భాషాంశాలు. (10 మార్కులు) 20×½ =10

క్రింది ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానాలు గుర్తించి, వాటికెదురుగా నున్న బ్రాకెట్లలో ఆ జవాబును సూచించే అక్షరాన్ని రాయండి.

13. మహనీయులు వారు చేసిన పనులవలన ఉత్తములు గా కీర్తి పొందారు. (అర్థాన్ని గుర్తించండి) [ ]

(A) స్నేహితులు (B) గొప్పవారు

(C) మధ్యములు (D) పేదవారు

14. వివరములోని పాము ఆహారం కోసం బయటకు వచ్చింది. (అర్థాన్ని గుర్తించండి) [ ]

(A) రంధ్రము (B) విషయము

(C) పుట్ట (D) నీరు

15. కర రాజును తామరతూడులతో బంధించలేము. (పర్యాయ పదములు గుర్తించండి) [ ]

(A) కరము, కిరణము (B) గజము, ఏనుగు

(C) హస్తి, హస్తము (D) గజము, సింహము

16. అన్నతమును పలుకుట కంటే మౌనము మేలు. (పర్యాయ పదాలు గుర్తించండి) [ ]

(A) అసత్యము, అబద్ధము (B) సత్యము, యథార్థము

(C) నిజము, కారణము (D) అసత్యము, అకారణము

17. స్వభావముచేత ఐశ్వర్యము కలవాడు పార్వతీ దేవిని వివాహమాడెను. (వ్యుత్పత్తి పదమును గుర్తించండి) [ ]

(A) రుద్రుడు (B) మహేశ్వరుడు

(C) ఈశ్వరుడు (D) శివుడు

18. మనదేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన గొప్ప గొప్ప నాయకులు అమరులు గా నిలిచారు. (వ్యుత్పత్త్యార్థాన్ని గుర్తించండి). [ ]

(A) మరణం పొందినవారు (B) మరణం లేనివారు

(C) మరణం లెక్కచేయని వారు (D) మరణానికి భయపడనివారు

19. గతించిన కాలం తిరిగి రాదు. (నానార్థములు గుర్తించండి) [ ]

(A) సంతోషం, జీవనం (B) చావు, జీవితం

(C) నలువు, కళ (D) సమయం, నలువు

20. వాన బాగా పడే సరికి ఇల్లు తడిసిన వస్త్రములలో నిండింది.(నానార్థ పదం గుర్తించండి) [ ]

(A) సహవాసం (B) మోసం

(C) వాసం (D) వేషం

21. ఎటువంటి పరిస్థితిలోనైన ధర్మం వీడరాదు. (వికృతి గుర్తించండి) [ ]

(A) దమ్మం (B) దరమం

(C) దరుమం (D) దరువుం

22. ఎప్పుడూ అమ్మ ను కష్టపెట్టకూడదు. (ప్రకృతి గుర్తించండి) [ ]

(A) అంభ (B) అంబ

(C) అమ్మమ్మ (D) అమ్మవారు

23. తీవ్రవాదులు మదోన్మాదంతో చెలరేగుతున్నారు. (సంధి గుర్తించండి) [ ]

(A) అకార సంధి (B) వృద్ధి సంధి

(C) గుణ సంధి (D) అనునాసిక సంధి

దేశాల మధ్య శాంతి కాపాడుకోవాలి. (విడదీసిన సరియైన రూపం గుర్తించండి) [ ]

(A) దే + శాల (B) దేశ + అల

(C) దేశము + ల (D) దేశా + ల

25. విద్యార్థులు ప్రతిదినము పాఠాలను చదవాలి. (సమాసం గుర్తించండి) [ ]

(A) అవ్యయీభావ సమాసం (B) ద్విగు సమాసం

(C) ద్వంద్వ సమాసం (D) షష్ఠీ తత్పురుష

26. కింది వానిలో సంభావన పూర్వపద కర్మధారాయ సమాసమునకు ఉదాహరణ గుర్తించుము.[ ]

(A) తల్లిదండ్రులు (B) ఏడు రోజులు

(C) చంపకవతి పట్టణం (D) దైవ ప్రార్థన

27. "అనల జ్యోతుల నీ పతివ్రతల బాపాచారులైడా యంభూ" ఏ పద్యపాదమో గుర్తించండి ? [ ]

(A) ఉత్పలమాల (B) చంపకమాల

(C) శార్దూలము (D) మత్తేభము

28. చంపకమాల పద్యపాదంలో యతి స్థానం [ ]

(A) 10 (B) 11

(C) 13 (D) 14

29. పద్యములోని మొదటి అక్షరమును ఏమంటామో గుర్తించండి ? [ ]

(A) ప్రాస (B) యతి

(C) పాదం (D) పదం

30. నీ కరుణా కటాక్ష వీక్షణములకై నిరీక్షించుచున్నారము. అలంకారాన్ని గుర్తించండి. [ ]

(A) అంత్యాను ప్రాసము (B) లాటాను ప్రాసము

(C) ఛేకాను ప్రాసము (D) వృత్త్యాను ప్రాసము

31. జాతి, గుణ, క్రియాదులను ఉన్నది ఉన్నట్లు వర్ణించినచో అది ఏ అలంకారమో గుర్తించండి ? [ ]

(A) సమాసోక్తి (B) స్వభావోక్తి

(C) శ్లేష (D) రూపకము

32. "దేవాలయ గోపురాలు ఆకాశాన్నందు తున్నాయి" అలంకారం గుర్తించండి. [ ]

(A) స్వభావోక్తి (B) అర్థాంతరన్యాసం

(C) అతిశయోక్తి (D) ఉత్ప్రేక్ష